# భారత రైతు సంఘాల సమాఖ్య

# రాజకీయాల కోసం కాదు.

## అన్నదాతల చైతన్య దీపిక

భారత రైతు సంఘాల సమాఖ్య ఒక పవిత్ర దేవాలయం. మన సమాఖ్య పీడిత రైతాంగ విముక్తి కోసం ఏర్పరచుకున్న ఏకైక స్వచ్ఛంద, స్వచ్ఛమైన సంస్థ. ఆలయ ప్రవేశానికి ముందు చెప్పులు వదిలినట్టు కుల, మత, ప్రాంతీయ, రాజకీయ వైషమ్యాలను వదిలి, రైతులుగానే సమాఖ్య కార్యక్రమాల్లో పాల్గొనాలని మనవి. రైతాంగం తమ ప్రగతి సాదనకు సమాఖ్యను ఒక వేదికగా ఉపయోగించుకుంటారనే ఆశిస్తున్నాం. రైతుల పక్షాన నిలబడి, పోరాడే సంస్థగా తీర్చిదిద్దిడంలో అందరూ శ్రమిద్దాం. చేయి – చేయి కలుపుదాం. సంఘటితంగా కదులుదాం.


**చైర్మన్**

**భారత రైతు సంఘాల సమాఖ్య**

ఫ్లాట్ నెంబర్ 209, విజయ టవర్స్,

శాంతినగర్, హైద్రాబాద్ 500 028

ఫోన్ 040 – 23319643, 23378046.


## సభ్యులుగా చేరేందుకు నమూనా పత్రం

**గ్రామ / మండల / ప్రాంతీయ సంఘాల సభ్యత్వ నమోదు పత్రం డిమాండ్ డ్రాఫ్ట్/యం. ఓ, చెక్‌లు Federation of farmers Associations, Andhra pradesh** వారి పేరున పంపవలెను.

1. సంఘం పేరు : ..........................................................................
   చిరునామా : ..........................................................................
   గ్రామం : ..................మండలం..................................................
   జిల్లా : ..................పిన్.......ఫోన్..........................................
2. రిజిష్ట్రషన్ నెంబర్ / తేది : ..........................................................................
3. సభ్యుల సంఖ్య : ...........................పురుషుల.....స్త్రీ...............................
4. కార్యవర్గం వివరాలు : ..........................................................................
   ఎ) అధ్యక్షుని పేరు : ..........................................................................
   బి) కార్యదర్శి పేరు : ..........................................................................
   సి) కోశాధికారి పేరు : ..........................................................................
5. గత రెండు సంవత్సరాలలో మీరు జరిపిన కీలక / ప్రధాన కార్యక్రమాలు : ..........................................................................
6. రుసుము వివరాలు : :రూ||..........బ్యాంక్‌పేరు....................
   ..................తేది..................చెక్ / డి.డి నెం..........................................................................
7. సభ్యత్వ కాలము : 3,5 సంవత్సరాల సభ్యత్వము / శాశ్వత సభ్యత్వము

**ధరఖాస్తుదారుని సంతకం**

**హోదా....................**

**తేది.......................**

హోదా ......................

సభ్యత్వ రుసుము వివరాలు
3 సంవత్సరములకు – రూ 300/-
5 సంవత్సరములకు – రూ॥500/-
శాశ్వత రూ॥2,000/-

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయము | పేజి నెం. |
|---|---|---|
| 1. | సమాఖ్య ఉద్దేశాలు | 9 |
| 2. | సమాఖ్య ఆవయం | 10 |
| 3. | సమాఖ్యలో ముఖ్య సభ్యులు | 12 |
| 4. | వివిధ సంస్థలతో సఖ్యత | 13 |
| 5. | సమాఖ్య అమలు చేసే కార్యక్రమాలు | 14 |
| 6. | ధరలు నిర్ణాయం – ప్రభుత్వ విధానం | 19 |


# అన్నదాతలంటే

I. రాగ ద్వేషాలకు అతీతులు
II. మాన మర్యాదల్ని మరువని మనుషులు
III. బాధలూ, గాథలూ తప్ప సుఖసంతోషాలంటే తెలియని లోకం
IV. తరతరాలుగా అదే కష్టం, అదే ఆదాయం, అదే మనసు, అదే మమత, అదే అనురాగం కలిగిన రైతాంగం అభం, శుభం ఎరుగని అల్ప సంతోషులు
VI. తరతరాలుగా, నేలతల్లినే నమ్ముకున్న మట్టి పురుగులు.
VII. దళారీల టక్కుటమారాలకు, నిలువు దోపిడీకి గురువుతున్న అనామకులు
VIII. ఆత్మహత్యలే తప్ప హత్యలు ఎరుగని వానపాములు
IX. గాను గెద్దులా అలుపు, సలుపూ ఎరుగని శ్రమ జీవులు
X. కష్టాల ఊబిలో కూరుకుపోయిన అజరామరులు
XI. పాలకవర్గాలను పల్లెత్తు మాట అనని పల్లె జీవులు
XII. నెత్తురును చెమటగా మార్చి, ప్రజలకు, పశుపక్ష్యాదులకు జంతు జాలాలకు, జలచరాలకు, ఆహారంగా మారుతున్న సమిదలు
XIII. పంటకూ – పొలానికి, పిడకకు – పాడికి, చెట్టుకూ – పుట్టకూ కోడికి–గేదెకు, మనిషికి– పల్లెకూ, అమ్మకూ–ఆవుకూ సమస్యకు – చావుకు అంకితమైపోయిన అభాగ్యులు
XIV. లక్షకూ – వేలకు, బట్టకూ – బతుకుకు, బలుపుకు – బరువుకు ముఖం వాచిన పరాన్న జీవులు.

XV. నక్కకూ – నాగలోకానికి తేడా తెలియని బోళాశంకరులు

XVI. పగలు – రాత్రి తేడా తెలియని నిషాచరులు

తమ ఓటు విలువ ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్న మూగమనసులు

XVIII. పాలక వర్గాన్ని సంఘటిత శక్తిగా ప్రతిఘటించనున్న కర్షకవీరులు.......,

# రైతులకు మిగులుతున్నది అప్పులు – అనారోగ్యం – ఆత్మహత్య

పట్టణ భారతం వెలిగిపోతున్నది. గ్రామీణ భారతం వెలవెలాపోతున్నది. ఉద్యోగులు, వ్యాపారులు, వాణిజ్యవేత్తలు, వర్తకులు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ వర్గాలు మాత్రం సమరంలో సర్వభోగాలను, స్వర్గ సౌఖ్యాలను అనుభిస్తున్నారు. సమస్త భారతావనికి తిండిగింజలు, ఆహార ఉత్తత్తులను అందించే రైతాంగానికి మాత్రం తరతరాలుగా మిగులుతున్నది అప్పులు, అనారోగ్యం, ఆత్మహత్యలు మాత్రమే. ఇందుకు ప్రధాన కారణం రైతులలో ఐక్యత లేకపోవడం, తాము మిగతా వర్గాల లాగే తమ సమస్యలపై ఎలుగెత్తి చాటుకోలేకపోవడం, సంఘటిత శక్తిగా లేకపోవడం, సంఘటిత శక్తిగా లేకపోవడం, సంఘాలుగా గుంపులుగా ఉద్యమాలు, ఆందోళనలు చేయలేకపోవడం, తాము పండించే పంటలకు గిట్టుబాటు ధరలను సాధించుకోలేక పోవడం. తమ స్వేచ్ఛను పాలకులకు బహురించినా మౌనంగా భరించడం. తాము పండించే ధాన్యాన్ని, ఆహార ఉత్పత్తులను, పళ్ళు, కూరగాయలు, నూనె ఉత్పత్తులు, పప్పుదినుసులు అన్నా తమకు గిట్టుబాటయ్యే ధరలకు, ప్రపంచంలో ఎక్కడయినా అమ్ముకునే స్వేచ్ఛను, లేకుండా చేసిన పాలకులకు ఎదురించకపోవడంలాంటివే రైతు సమస్యలకు కారణంగా చెప్పవచ్చు. యంత్రాలకుండే విలువ మనుషులకు లేకుండా పోతున్నది. పారిశ్రామికవేత్తల కుండే విలువ రైతాంగానికి లేకుండా పోయింది. పారిశ్రామిక ఉత్పత్తులకు ఉండే విలువ, వ్యవసాయ ఉత్పత్తులకు లేకుండా పోయింది. దేశంలో జరుగుతున్న అభివృద్ధి ఫలాలు ఒక్క గ్రామీణ వ్యవసాయ, రైతాంగానికి తప్ప మిగతారంగాలు అన్నీ ఆస్వాదిస్తున్నాయి. మిగతారంగాలతో పోలిస్తే వ్యవసాయరంగానికి అప్పులు దొరకవు. రాయితీలు దొరకవు. పెట్టుబడులు ఉండవు. ప్రకృతి వైపరీత్యాలకు ఉండే ఇన్స్యూరెన్స్‌లు ఉండవు. మిగతారంగాల కుండే రుణమాఫీలు, ఇన్స్యూరెన్స్‌లు, సామాజికభద్రత, ఆరోగ్యభద్రత లాంటివి ఏవీ రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ఉండవు. పాలకుల దృష్టిలో రైతులు అంటే తిండిగింజలు పెడుతున్న యంత్రాలు మాత్రమే. అన్నం పెట్టిన చేతులను నరికే విధంగా, తిన్న ఇంటి వాసాలు లెక్కించే విధంగా, పాలిచ్చిన తల్లి రొమ్ముినే గుద్దే విధంగా పాలకుల చేష్టలు, ఆలోచనలు, విధానాలు ఉంటున్నాయి. వ్యాపార, పారిశ్రామిక సంఘాలకు స్పందించే విధంగా, రైతాంగ సమస్యలపై పాలకులు స్పందించడం లేదు.

# రైతుల విషయంలో పార్టీలు వేరయినా పాలకులంతా ఒకటే

రాష్ట్ర, కేంద్ర పాలకుల ఏ పార్టీ వేరయినా కావచ్చు. రైతుల విషయంలో మాత్రం వారు ఒకే మతం, ఒకే కులం, పాలకులంతా ఒకటే రక్తం, ఒకటే మాట, ఒకటే బాటగా పరిపాలిస్తారు. ప్రజాస్వామ్య ముసుగులో రైతాంగాన్ని అణగదొక్కడమే వారిధ్యేయం లక్ష్యం, స్వాతంత్ర్యానంతరం సాగిన ఈ 62 ఏళ్ళ పాలనను చూశాం, పార్టీలు వేరయినా, వారి పాలనలో ఎ వ్యత్యాసం లేదు. పార్టీలు ప్రతిపక్షాల్లో ఉన్నప్పుడు రైతు బంధువులుగా, బాంధవులుగా వ్యవహరిస్తాయి. అధికారానికి కెక్కిన మరుక్షణం అధికారమదంతో బలిసిన ఆంబోతుల్లా రైతులను ఎన్నో రకాలుగా భాదిస్తాయి.

అధికారం తలకెక్కి పాలకులు రైతాంగ వ్యతిరేక పాల్పడుతున్నందువల్లనే ఈనాడు దేశంలో ఒకటిన్నర లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ దేశంలో ఎ రాజకీయ నాయకులు వ్యాపారులు, వాణిజ్య వేత్తలూ, దళారీలు,

ఉద్యోగులు పారిశ్రామికవేత్తలూ ఆత్మహత్యలకూ పాల్పడే పరిస్థితులు రాలేదు. దేశానికి తిండిగింజలు అందించే రైతన్నలూ వరుసగా ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులను పాలకులు కల్పించారు.

దేశ ప్రజలకు అన్నం అందించే అన్నదాతలు ఎందుకు ఆత్మహత్యలు చేసుకోవాలి? సమస్యల కోసం తామెందుకు ఉరేసుకోవాలి? ఈ సమస్యలను సృష్టించిన వ్యవస్థలను ఉరి తీయాలి తప్ప రైతులు ఎందుకు ప్రాణ త్యాగం చేయాలి? బాధలు, గాధలు, సమస్యలకు కారణమైన ఈ పాలకులను ఓటుతో ఉరితీయాలి తప్ప తామెందుకు ఆత్మార్పణం చేయాలి? అనే చైతన్యం కోసమే భారత రైత సంఘాల సమాఖ్య ఆవిర్భవించింది. అన్నదాతలందరిదీ ఒకటే బాధ, ఒకటే గాధ, అలాంటపుడు ఒకటే పాటు, ఒకటే బాటగా, ఏకైక పల్లవిగా, నిలబడి ఎదుర్కున్నపుడే ఆంబోతుల్లాంటి బలిసిన పాలకుల మోర ఆకాశం నుంచి నేలమీదకు దిగుతుంది.

## ఉద్యోగులతో సాటిరాని రైతుల ఆదాయం

గత 30 ఎళ్ళ కాలంలో 250 రూపాయలు ఉన్న ఉద్యోగి జీతం 25 వేలు అయింది. శాసనసభ్యుల జీతాలు వెయ్యి నుంచి 50వేలకు పెరిగియి. పార్లమెంటుసభ్యుల జీతాలు ఆ స్థాయిలోనే పెరిగాయి. పార్లమెంటు సభ్యుల జీతాలు ఆ స్థాయిలోనే పెరిగాయి. రైతుల ఆదాయం మాత్రం గత మూడు దశాబ్దాలుగా పదిరెట్లు కూడ పెరగకపోగా ఉద్యోగులు, శాసనసభ్యులు, ఎంపికలు, మంత్రుల జీతాలు మాత్రం వందరెట్లకు పైగా పెరిగాయి.

అదే విధంగా పారిశ్రామిక ఉత్పత్తులు వంద నుండి 200 రెట్లుకు పెరిగాయి. 30 ఏళ్ళ క్రితం ఒక కొబ్బరి కాయకు లీటరు పెట్రోలు వచ్చేది కాగ ఇప్పుడు 10 కొబ్బరి కాయలు అమ్మినా లీటరు పెట్రోలు రాని పరిస్థితి.

### 1997-2007వ సంవత్సరాల మధ్య గత పదేళ్ళ కాలంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం పెరిగిన ధరలు

| వ్యవసాయ ఉత్పత్తులు శాతంలో | | పారిశ్రామిక ఉత్పత్తులు శాతంలో | |
|---|---|---|---|
| వరిధాన్యం | 26 శాతం | డీజిల్ | 390 శాతం |
| గోధుమలు | 26 శాతం | ప్రజా ప్రతినిధుల జీతాలు | |
| పప్పుధాన్యాలు | 25 శాతం | ప్రభుత్వోద్యోగులు | 150 శాతం |
| మొక్కజొన్నలు | 25 శాతం | ప్లాస్టిక్ వస్తువులు | 114 శాతం |
| చెరకు | 20 శాతం | క్రిమిసంహారకాలు | 120 శాతం |
| చేపలు | 20 శాతం | సిమెంటు | 100 శాతం |
| పాలు | 20 శాతం | పెట్రోలు | 100 శాతం |
| వంటనూనెలు | 27 శాతం | స్టీలు | 100 శాతం |
| | | మందులు | 130 శాతం |

**1. రైతుల ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు**

1905 వరకు మనదేశ జనాబాలో దాదాపు 90% జనాబా వ్యవసాయం వ్యవసాయ సంబబంధిత కార్యక్రమాలపై ఆధారపడి జీవించేవారు. కారణం ఇక్కడి భూమి, వాతావరణం, వనరులు, ప్రకృతి, పర్యావరణం అన్నీ వ్యవసాయాను కూలములే. మనదేశ వ్యవసాయానికి సుమారు 5000సం॥ల చరిత్ర ఉంది. కాబట్టి భారతావనిన రత్న గర్భగా పేర్కొన్నారు. యుగాల నుంచి వ్యవసాయ చర్చ ఉన్నది. త్రేతాయుగంలో రైతులను అతి సంపన్నులుగా పేర్కొన్నారు. ఉపనిషత్తులో "సుభీజే సుక్షేత్ర జయతే సంవర్ధతే" అన్న వాక్యల ద్వారా బీజ ప్రాదాన్యత, క్షేత్ర ప్రాధాన్యత తెలియజేయడమైనది. దేశ సుభిక్షం ధాన్యాగారాల సంవృద్ధి పై ఆధారపడినట్లు చరిత్ర చెబుతుంది.

అదే పునరావృతమైంది. మనదేశంలో 360 రోజులు పంటలు పండే వాతావరణం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన

తొలిరోజులలో ప్రభుత్వ అశ్రద్ధ వలన తిండికొరత ఏర్పడింది. 1906 దశకంలో అది తీవ్రమై, విదేశాల నుండి తిండిగింజలు తెచ్చుకొనే పరిస్థితి కావడంతో దేశ ప్రధాని లాల్ బహద్దూరు శాస్త్రి, జై జవాన్, జై కిసాన్ నినాదాలతో రైతును వెన్నుదట్టి ప్రోత్సహించిరి. శాస్త్రజ్ఞులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకొనే తరుణ మాసన్నమైనదని భావించి ఏన్నో అధిక దిగుబడినిచ్చే వంగడాలను సృష్టించి మడమ తిప్పకుండా 1985 నాటికి స్వయంసంవృద్ధి గావించుటయేగాక మిగులు ధాన్యాలు లక్షలాది టన్నులు దాన్యాగారాలలో నింపిరి. అంత ఘన చరిత్ర గల భారత రైతు 1996 నుండి మళ్ళీ తిరోగమనం వైపు పయనిస్తూ ఆత్మహత్యల స్థాయికి దిగజారాడు – ఇప్పటికీ ఈ పరంపర కొనసాగుతుంది. దేశం మొత్తం మీద రైతుల ఆత్మహత్యల సంఖ్య లక్షన్నర దాటింది. అందుకు కారణాలు విశ్లేషించవలసిన అవసరముంది – రైతులు ఆలోచించాలి. ప్రస్తుతానికి మునుపు ఎన్నడూలేని విధంగా రైతు పరిస్థితి అతిక్లిష్టంగా, భయానకంగా ముందు గొయ్యి, వెనుక నుయ్యి అన్నచదంగా తయారైంది. వ్యవసాయం గిట్టుబాటుకాక శ్రద్ధ తగ్గి గ్రామీణ యువత 15 – 30 సంవత్సరములు వయస్సు వారు ఇతర రంగాలకు తరలిపోతున్నారు. ఏ అవకాశం లేని వాళ్లు కూలీలుగా పట్టణలకు వలసపోతున్నారు ఇంత దయనీయస్థితి మునుపు ఎన్నడు లేదు.

వివిధ సాంకేతిక రంగాలలో దేశ విదేశాల మన చదువుకున్న యువత తమ ఘనత చాటాగలిగినప్పుడే రైతులు వ్యవసాయంలో మాత్రం ఎందుకు విఫలం అవుతున్నారు. విపులంగా విశ్లేషిస్తే దీనికి కారణాలు అనేకం 1) పంటలకు స్థిరమైన న్యాయమైన ధరలు లేకపోవటం. 2) ప్రభుత్వ విధానాలలో తీవ్ర లోపాలు 3) చట్ట సభలో రైతు ప్రతినిధుల వైఫల్యం. 4) రైతులలో ఐకమత్యం లేకపోవటం, అందరికి ఆహారాన్నిచే రైతన్నను గురించి సంఘటిత, వర్గాలు ఎప్పుడైనా ఆలోచించారా? వ్యవసాయేతర జీవనభృతి కలిగిన వాళ్లు–తమ సంఘటటిత శక్తి ద్వారా జీత భత్యాలను పెంచుకుంటూ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఏ మాత్రం పెరిగినా పేపర్లలో తాటికాయంత అక్షరాలతో ధరలు పెరిగాయని గగ్గోలు పెట్టుచున్నారు. సమాజంలో 15% జనాభా మించని వారు ప్రభుత్వాలను ప్రభావితం చేసి, ఒత్తిడి తెచ్చి ప్రచార సాధనాలలో హోరెత్తించి పంటలు ధరలు తగ్గేవరకు నిద్దురపోరు.

**2. రైతుల సవాళ్లు**

వర్షాభావ పరిస్థితి, అతివృష్టి, అనావృష్టి, వరదలు, వడగండ్లు, మార్కెట్ దుర్గతులు, గిట్టుబాటు లేని ధరలు, చీడపీడలు ఇతర ప్రకృతివైపరీత్యాలు–ఇవన్నీ రైతుల పాటి శాపాలు – ఇంత వరకు ప్రభుత్వం, శాస్త్రజ్ఞులు, ఆర్థికవేత్తలు వీటిని గురించి, ఏమాలోచించారు? రైతులకు వీరిచ్చిన సహాయ కార్యక్రమాం ఏ పాటిది? ఒకవైపు ఇన్ని ఇబ్బందులతో మనుగడ సాగిస్తున్న రైతన్నకు, ప్రభుత్వములో ఇ.ఊ.ం చేసుకున్న అనాలోచిత ఒప్పందాలు శాపం లాంటివి. అంతర్జాతీయ విఫణిలో పోటీపడవలసిన అవసరం తప్పదు అన్నప్పుడు రైతులను అందులకు తగిన విధంగా సన్నద్ధులను చేయడం ప్రభుత్వ బాధ్యత కాదా? ఇతర దేశాలలో పరిస్థితి ఏమిటి? ఎలా చేస్తే గ్రామీణ ప్రాంతంలోని రైతాంగానికి గౌరవప్రదమైన జీవితం, అభివృద్ధి, ఆర్థిక పెరుగుదల, సంఘటిత వర్గాలలో సమానంగా గడపటానికి వీలవుతుందో ! అనే విషయం మనకు తెలుపరేమి? వీటన్నిటికి ఒకే సమాధానం – రైతులు వారికి ఏమీ కావాలో వారే తెలుసుకోవాలి. కలిసి ఆలోచించాలి! సంఘటితమై సాధించుకోవాలి! దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదు.

ఈ నేపథ్యంలో జాతీయ వ్యవసాయరంగంపై అవగాహన లేని మేధావులు, రాజకీయ నాయకులు మనదేశం ప్రపంచపఠంలో అగ్రగామిగా నిలుస్తుందని అలా నిలిచే సమయం ఆసన్నమైందని ప్రతి వేదిక మీద సెలవిస్తున్నారు. ఇది నిజం కాబోతుందా? ఎలా సాధ్యం? 65% వ్యవసాయదారులున్న దేశంలో ఇంత ప్రగతికి సంబందం లేదా? జాతీయ స్థూల ఆదాయం వృద్ధిరేటు 9.2కు చేరుకున్న నేపథ్యంలో వ్యవసయావృద్ధి రేటు 5.7 నుండి 2.77కు పడిపోవటం అయినా వృద్ధి సాధించేమన్న గణాంకాల వివరాల గారడీ! రైతు పరిస్థితీ ఏమిటి? ఈ పరిస్థితిలో భవిష్యత్తులో ఆహార భద్రత సాధ్యమా?

**3. ఆహార కొరత రానుందా?**

ఆహారకొరత ఎదురవుతుందనే సంకేతాలు అందుతున్నాయి. అందుకు తార్కానం మనం దిగుమతి చేసుకుంటున్న గోధుమ, పప్పుదినుసులు, నూనె అని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వీటికి కారణాలు క్రింది విధంగా గమనించవచ్చు.

1. వ్యవసాయ అభివృద్ధికి అవసరమైన వనరులు కేటాయించకపోవడం.
2. వ్యవసాయానికి అవసరమైన నీటిపారుదల, సాంకేతిక పరిశోధనకు అవసరమైన పెట్టుబడులు లభించటం లేదు.
3. వ్యవసాయంలో 65% మెట్ట, వర్షాధార వ్యవసాయం, అందులో భూసారం క్షీణించి దిగుబడులు లేక రైతు నష్టపోతున్నందుకు ఆసక్తి చూపటం లేదు
4. శారీరక శ్రమ అవసరం. అదే చేసే కూలీలు లభించక ప్రత్యమ్నాయ యాంత్రీకరణ లేకపోవటం.

ప్రభుత్వ విధానాలు చట్టాలలో రైతు వ్యతిరేకత

a. లాభసాటి ధర నిర్ణయించకపోవడం
b. పంట కొనుగోలులో ప్రభుత్వ సంస్థలు FCI, CCI వైఫల్యం
c. పంటల భీమా పథకం అమలులో లోపాలు.
d. నీటి ప్రాజెక్టు బడ్జెట్ కేటాయింపులో నిర్లక్ష్యం

ఆర్థిక సుస్థిర సామాజిక గౌరవం లేనందున రైతు యువత వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదు.

ఈ పరిస్థితిలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చిదంబర కోరినట్లు వ్యవసాయంలో 4% అభివృద్ధి సాధ్యమా? దేశ వ్యవసాయ భవిష్యత్తు ఇలా ఉంటే రైతు పరిస్థితి ఇంకా భయందోళనలు కలిగిస్తుంది! వ్యవసాయం గిట్టుబాటు కాక పెట్టుబడులు పెరిగిపోయి వరుస కరువులతో, ప్రకృతి వైపరిత్యాలతో, అప్పుల ఉబిలో కూరుకుపోయి ఆత్మ గౌరవం కోల్పోయి, ఆత్మహత్యల పాలగుచున్నారు. అందుకే ఆహార భద్రత ప్రశార్ధకం! వీటి అన్నిటికి ఒకే సమాధానం – రైతులు సంఘటితమవడం, తమ కోరికలు సాధించుకోవటం ఇది తప్ప ప్రత్యామ్నాయం లేదు. అది జరగాలంటే రైతులలో **చాలా మానసికమైన మార్పు, ఆలోచన సరళిలో మార్పు అవసరం.**

**4. సమాఖ్య ఉద్దేశాలు**

1998లో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఫారమ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యములో స్వతంత్ర ప్రతిప్రత్తితో ఏర్పడ్డ రైతు సంఘాల సమాఖ్య, ప్రస్తుతం 1500 రైతు సంఘాల సభ్యత్వంతో వివిధ రైతు అనుబంధ సంఘాలతో ఏర్పడి కేవలం వ్యవసాయ అభివృద్ధికి, రైతుల ఆర్థికోన్నతికి, సామాజిక గుర్తింపు కోసం, పాటుపడాలన్న తపనతో పని చేస్తున్నది.

రైతులలో కుల, మత, వర్గ ప్రసక్తి లేకుండా, రాజకీయాలకు అతీతంగా రైతాంగాన్ని సమీకరించి వారిని సంఘటిత శక్తిగా రూపొందించి, రైతు, రైతు కూలీల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని సమాఖ్య ఆశయం. ప్రభుత్వాల రైతు నిర్లక్ష్య విధానాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించి, రైతులు సంఘటితమైతే సాధించలేనిదేమీ లేదు. **"రైతే రాజు"** అన్న నానాడి నిజమౌతుంది.

ప్రస్తుత గ్రామీణ వ్యవస్థ యొక్క తీరు చాలా బాధ కలిగిస్తుంది. గ్రామాలలో గుర్తింపుగల రైతుల కన్నా పార్టీ కార్యకర్తలుగా గుర్తింపు పొందిన రైతుల సంఖ్య మెండు. ఇది చాలా దురదృష్ట పరిణామము – రైతులకు రాజకీయాలు వద్దని కాదు మా అభిప్రాయం – రైతు అవసరాలను గుర్తించి అనుగుణంగా శాసనాలు, చేయగల సమర్ధులనే మన నాయకునిగి ఓటువేసేటంత వరకే రాజకీయం. ఆ తర్వాత రైతులలో విభేదాలుండకూడదు. రైతుల గురించి లాభసాటి వ్యవసాయం గూర్చి – దానికి దోహదపడే కార్యచరణ ప్రణాళిక గూర్చి – దాని అమలుకై అవసరమైన చట్టాల గూర్చి తప్ప నాయకుల మనుగడ, పార్టీల మనుగడ గూర్చి మనలో విభేదించడం, చూసే వాళ్ళకు, రాజకీయ నాయకులకు, వినోదం కలిగించే విదూషకులుగా కనిపిస్తాం – కావున రైతు సోదరులు మారాలి. తన్ను మాలిన ధర్మము లేదు. మనుగడకై ఐక్యమౌవాలి. సంఘటితం కాకపోతే – ప్రస్తుతం రైతు పరిస్థితి అన్నదాత నుండి అప్పులపాలై, అవమానాలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడే స్థితికి దిగజారాడు. రైతులను త్యాగం చేయాలనే అధికారులు, పాలకులు, సంఘటిత వర్గాల వారు అవసరాన్ని బట్టి రైతే రాజు, రైతు దేశానికి వెన్నెముక అని శ్లాఘించి తమ పబ్బం గడుపుకునే వారే తప్ప రైతులు సంఘటిత వర్గాల వలె కనీసం గౌరవ మర్యాదలతో సమాజంలో గుర్తింపు పొందే స్థాయికి ఎదుగేటట్టు చూడాలన్న తపన చాలామందిలో లేదు. కావున ఇప్పట్లో రైతాంగం సంఘటితం కాకపోతే భావితరాల వ్యవసాయధారిత కుటుంబాలన్నీ ఊహించని విధంగా దుర్భర పరిస్థితికి

లోనవుతారని ప్రస్తుత పరిస్థితి అద్దం పడుతుంది. ప్రభుత్వ పరంగా మన అవసరాలను గుర్తింప చేయాలంటే – ఒక రాష్ట్రస్థాయి స్వతంత్ర రైతు సమాఖ్య అవసరం. ఎవరో వస్తారని ఏమో చేస్తారని కాకుండా – ఎవరికి వారు ఈ కార్యక్రమానికి నడుం కట్టాలి. సంఘటితమవ్వాలి. సాగరంలా వ్యాపించాలి అలలాగా ఎగిసిపడాలి. అప్పుడు కాని పాలకులకు కనువిప్పు కలగదు. అదే రైతు సమాఖ్య తపన.

**5. సమాఖ్య ఆశయం**

గ్రామాలు, మండలాలు, జిల్లాలు, రాష్ట్రాలు మరియు యావత్ భారత దేశ రైతులు ఒకే తాటిపై తీసుకురావడానికి సమాఖ్య ఏర్పడింది. వ్యవసాయ రంగ అభివృద్ధి, ఆధునాతనపోకడలు అనుసరించటంలో, క్రియాశీలక పాల్గొనడానికి రైతాంగానికి స్ఫూర్తినిస్తున్నది. వ్యవసాయరంగం, వ్యవసాయాధారిత పరిశ్రమల మధ్య అనుబంధం బలపడడానికి, రైతుల ప్రయోజనాలు కాపాడడానికి సమాఖ్య దోహదకారి అవుతుంది. ఆర్థిక పరిపుష్టి సాధించడానికి అవసరమైన నిధుల కేటాయింపు. సరైన విధానాలు అవలంభించడానికి తోడ్పడుతుంది. వ్యవసాయరంగాన్ని భారతీయ ఆర్థిక వ్యవస్థ, సమాజంలో కీలకపాత్ర వహించేలా చూసి లాభసాటి మార్గంలో తీసుకెళ్ళడానికి కృషి చేస్తుంది.

**6. రైతు సంఘాల లక్ష్యం**

- క్షేత్ర స్థాయి (గ్రామ) నుండి కేంద్ర స్థాయి వరకు రైతులను సంఘటితపరచే పక్రియలో సహాయ సహకరములు అందించటం
- వివిధ స్థాయిలో రైతు సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించటం.
- సంఘటితమైందుకు కావలసిన అర్హతలను నైపుణ్యాన్ని నాయకుల శిక్షణ ద్వారా బలోపేతం చేయడం.
- రైతు అనుకూల అంశముల యోచనలు ఒక సంఘం ద్వారా బలోపేతం చేయడం.
- రైతులకు అనుకూల చట్టాలు చేయుటకు చట్ట సభలలోని నాయకులను ప్రాభావితం చేయడం అవసరమైతే ఒత్తిడి తేవడం.

**7. లక్ష్యములు / కార్య క్రమాలు**

1. అన్ని రైతు సంఘాలను సమైఖ్యపరచి క్రియాశీలక కార్యక్రమాలు నిర్వహించుట.
2. కేంద్ర స్థాయిలో రైతుల ప్రతినిధిగా వ్యవహరిస్తూ, తత్, సంబంధిత సమస్యల గూర్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో, ఆర్థిక సంస్థలతో, పరిశోధన మరియు ధరల నిర్ణయా సంఘముతో చర్చ మరియు పరిష్కరములకై ప్రయత్నించుట.
3. జాతీయ ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిలో కీలకపాత్ర వహించిన వ్యవసాయము మరియు రైతుల కృషిని గూర్చి మేధావులలో అవగహన కల్పించుట.
4. శాసనసభ్యులు, మరియు లోకసభ సభ్యుల సమాఖ్యను రూపొందించి రైతులకు సహాయపడే శాసనాలు చేయుటకై ప్రయత్నించుట.
5. ప్రపంచ వాణిజ్య సంస్థ మరియు అసామాన్య హక్కుల వ్యవహారములపై విశ్లేషించి, ఆద్యయనం చేసి తగురీతిగా స్పందించటము.
6. సాంప్రదాయేతర ఇందనముల ఉపయోగముల గూర్చి ప్రచారం చేయుట.
7. వ్యవసాయ కార్మికుల, ప్రత్యేకంగా స్త్రీల శారీరక శ్రమ తగ్గించేటందుకు సహాయపడుట.
8. రైతులకు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహిస్తూ అభ్యుదయ రైతులను, నిపుణలను సన్మానించుట.
9. అంతర్జాతీయ వ్యవసాయ అవకాశాలను రైతులకు అందుబాటులో తెచ్చుటకై అన్వేషణ.

8. సమాఖ్యలో ముఖ్య సభ్యులు

1. జిల్లా గ్రామీణ రైతు సంఘాలు.
2. మహిళా స్వయం సహాయకబృందాలు
3. వృత్తి పెంపకదారుల సంఘము,గొర్రెలు – పందులు – చేపలు.
4. సహకార సంఘాలు.
5. పంటల వారి రైతుల సంఘాలు – చెరుకు – ప్రత్తి – వరి– తోటలు
6. నీటి ఎత్తిపోతల లబ్దిదారుల సంఘాలు

7. విత్తనోత్పత్తిదారులు
8. నీటి ఎత్తిపోతల లబ్దిదారుల సంఘాలు

ఇవేకాక రాష్ట్రవ్యాప్తంగా ఉన్న క్రియాశీల రైతు సంఘాలు ఎన్నో మాతో సహకరించి మా కార్యక్రమాలో భాగస్వాములుగా వున్నారు.

రాజకీయాలకు, కులమత, వర్గాలకు అతీతంగా పనిచేయు సంస్థ.

MPలు, MLAలు, మరియు MLCలు ఎవ్వరూ కూడా FFAలో పరిపాలన, నిర్వహణాధికారములు నిర్వహించకూడదు.

**9. వివిధ సంస్థలతో సఖ్యత**

1. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ టాస్కాఫోర్స్‌లో సభ్యత్వం.
2. రాష్ట్ర వ్యవసాయ శాఖ సమకారంతో వివిధ రైతు శిక్షనా కార్యక్రమాలు
3. రాష్ట్ర స్థాయి సలహా సంఘం రాష్ట్ర ప్రభుత్వం అనుబంద కమీటీలో సభ్యత్వం.
4. ఎ.పి. ట్రాన్స్‌కో (విధ్యుత్తు) సరఫరా సలహామండలిలో సభ్యత్వ.
5. అంతర్జాతీయ మెట్ట పరిశోధన సంస్థ (ఇక్రిసాట్)తో కలిపి జొన్న పంటను కోళ్ళ దాణాగా ప్రత్యామ్నాయ ఉపయోగాలపై రైతుల, పరిశ్రమల, శాస్త్రవేత్తలతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించడం.
6. జాతీయ వ్యవసాయ విస్తరణ సంస్థ (మేనేజ్) సలహాదారులు.
7. కేంద్ర సంస్థలైన CRIDA, NIRD ఇతరత్ర సభ్యత్వం.
8. NIRDలో సభ్యత్వం.

10. సమాఖ్య అమలు చేసే కార్యక్రమాలు

1. వ్యవసాయ – వ్యాపార సమాచార కేంద్ర ఏర్పాటు ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించడం, అన్ని గ్రామాల రైతు సంఘాలను అనుసంధానించడం.
2. రైతు సర్వసాధారణ సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో లేవనెత్తడానికి పంటలవారి సంస్థలను ఏర్పాటు చేయడం.
3. ఎగుమతిదార్లు, పరిశ్రమలు సహకారంతో, భాగస్వామ్య వ్యవసాయాధార పరిశ్రమల ఏర్పాట్లు ఎగుమతుల కార్యక్రమాలు చేపట్టడం.
4. రైతాంగానికి – వ్యవసాయానికి సంబందించిన సలహాలు, ఇతర సేవలను అందించడానికి వ్యవసాయ సహకార సంప్రదింపు కేంద్రముల (అగ్రికల్చర్ కన్సల్టెన్సీ) ఏర్పాటు.
5. రైతుల సహకార సంఘాలు, ఎగుమతి కేంద్రాలు, గ్రామీణ సాంకేతిక పరిజ్ఞాన కేంద్రాలు వంటివి ఏర్పాటు చేయడానికి సహాయకారిగా ఉండడం
6. వివిధ స్థాయిల్లో సంఘాలు ఏర్పాటు – రైతుల ట్రైనింగ్ (పూర్తి వివరాలకు జాబు రాయండి.)
7. అంతర్జాతీయ రైతు సంఘాలతో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టడం.
8. గ్రామీణ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు.
9. Capart వారి సహకారంతో **“వానపాముల ఎరువుల యూనిట్‌లు”** మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలో నెలకోల్పడం అయినది.
10. మహిళా సాధికారత దృష్టితో 50 కుట్టు శిక్షణా కేంద్రాలు స్థాపించి వేలాది మహిళలకు శిక్షణ ఉపాది కల్పించడమైనది.

**10. చేపట్టిన కార్యక్రమాలు**

1. వ్యవసాయాభివృద్ధి అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగము గూర్చి ఏర్పాటు చేసిన జాతీయ విజ్ఞాన సదస్సును 19 జనవరి 2007 న “జూబ్లీహాలు”లో శ్రీ పద్మభూషణ్ డా॥కె.కస్తూరి రంగన్, పూర్వాద్యక్షులు ఆధ్వర్యంలో జరపబడినది.
2. జాతీయ విజ్ఞాన సదస్సు ఒకటి “అణుధార్మిక ప్రక్రియ” ద్వారా ఆహారమును, ఆహార ఉత్పత్తులను నిల్వచేయుట.
3. ఇక్రిసాట్ వారి సహాయ సహకారాలత చిన్న – సన్నకారు రైతుల జీవన విధానాన్ని మెరుగపరుచటకై ఆర్ధికంగా లాభాసాటియైన **“తీపి జొన్న”** సాగుకై అవగాహన సదస్సు జరిపించారు.
4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి(APSCHE) తో కలిసి పంట కాల్వల చివరి భూములకు నీరందించే ప్రక్రియకు దోహదపడే సదస్సు నిర్వహించడం జరిగింది.
5. ఆంధ్రప్రదేశ్ ఆచార్య ఎన్.జి, రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం హైద్రాబాదు, టస్కగీ యూనివర్సిటీ ఏ.బి.జు వారు మరియు జాతీయాహార, వ్యవసాయ విధాన కేంద్రము(NCFAP) వారు సంయుక్తంగా నిర్వహించిన రెండవ హరిత

విప్లవములో, వ్యవసాయ పురోభివృద్ధికి జీవ సాంకేతిక శాస్త్ర పాత్ర అను అంశముపై ఒక సదస్సు నిర్వహించబడినది.

6. వరంగల్‌లో BT ప్రత్తి సేద్యము పై రైతులు మరియు "జాతీయ పంటల జీవన సాంకేతిక సంఘము" (జ్యూబెజు)
7. గుంటూరు ప్రత్తి రైతులకు ప్రత్తి సేద్య విధానంపై అవగాహన సదస్సు.
8. బాబా అణు పరిశోధనా కేంద్రము వారి సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కొత్త వంగడాల ద్వారా అధికోత్పత్తి సాధించి చిన్న సన్నకారు రైతుల ఆర్థిక స్థితిని పెంపొందించుటకు కావలసిన పరిజ్ఞానాన్ని రైతులకు పంచడం జరిగినది.
9. జిల్లాలో సభలు – సమావేశాలు
10. రాష్ట్ర – జిల్లాలో సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేయడం.

**11. గ్రామీణ క్రీడలు**

దేశములోని అన్ని వర్గాల వారు విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు చివరకు సినీతారలు,రాజకీయ నాయకులు కూడా తమ మనో ఉల్లాసం కొరకు క్రీడలు నిర్వహించి తాము ఆనందించి ఇతరులను ఆనందింజేస్తుండగా రైతులకు మాత్రం ఏలాంటి కార్యక్రమాలు ఉండకపోవటం విచారించదగ్గ విషయం అందుకే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమాఖ్య రైతుల కొరకు గ్రామీణ క్రీడలు నిర్వహించి తద్వారా రైతులు కూడా జాతిలో భాగమే అనే భావన కల్పించి అహర్నిశలు వ్యవసాయ పనులలో శారీరక శ్రమతో అలిసినవారిని సేదతీర్చటమయినది. దీని వలన గ్రామీణ యువత ప్రతిభాపాటావాలను వెలుగులోనికి వివిధ ప్రాంతాలను వెలుగులోనికి తేవటమేకాక రైతుల మధ్య సన్నిహిత సంబంధాలు కల్పించడమైనది.

ఈ క్రీడలలో పాల్గొన్న యువకులకు మిలటరీ ఇతరత్రాలు ఉద్యోగ అవకాశాలు కల్పించడం.

12. ఈ ఆనతికాలంలో రైతుల సమస్యల పట్ల మన సమాఖ్య తన వంతు కృషి రైతు ప్రయోజనాల పట్ల శ్రద్ధ వహించింది.

1. రైతు సమస్యలు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ దృష్టికి తీసుకొచ్చి గ్రామిణ ఋణ విషయాలలో వడ్డీరేటును తగ్గించే ప్రక్రియలో ప్రధాన పాత్ర వహించింది.
2. ధరల నిర్ణయ సంఘాన్ని (CACP) ఢీల్లీ నుంచి పల్లెకు రప్పించి, రైతుల సమక్షంలో వ్యవసాయోత్పత్తుల ధరన నిర్ణయంలో ఏ అంశాలకు ప్రాధాన్యత ఉండాలో వారికి విడమరిచి ధరలపై తమ అభిప్రాయాన్ని రైతుల సమక్షంలో వారి అభిప్రాయాలను జోడించి, ధర నిర్ణయ సంఘ చెరుకు, వరి మరియు తృణ ధాన్యాల ఉత్పత్తి వ్యయాలకు సమర్పించి వారి ద్వారా న్యాయం చేస్తామన్న హామీని పొందగల్గింది.
3. ట్రాక్టర్ మరియు ఇతర వ్యవసాయ పరికరాల మీద ఎక్సైజ్ సుంకము 2004–2005 బడ్జెట్‌లో రద్దు చేయించటంలో ప్రధాన పాత్ర పోషించింది.
4. పాడి పరిశ్రమ, ఉత్పత్తుల తయారీలో ఉపయోగించే యంత్రాలపై వాణిజ్య సుంకమును రద్దు చేయించటంలో బలమైన పాత్ర మన సంఘానిదే.
5. ఎత్తిపోతల పథకాలపై విద్యుత్ చార్జీల రద్దుపైన సమాఖ్య ప్రతిపాదనే.
6. ఇక్రిసాట్‌లో సంయుక్తంగా వర్షాధార ప్రాంతంలో గిట్టుబాటు వ్యవసాయానికి అనుగుణంగా ప్రయోగాత్మకంగా **"తీపి జొన్న"** పంటను రైతు పొలంలో వేసి రైతుకు మెట్ట వ్యవసాయంపై ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ప్రయత్నం సంఘానికే దక్కుతుంది. తీపిజొన్న ద్వారా ఇథనాల్ అనే బయో–ప్యూయల్‌ను రూపొందించగలము. అది మనదేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని చేసిన ప్రయోగం. ఇది వేల కోట్లు విదేశీ మారకం రైతన్న ద్వారా మిగల్చగలిగే ప్రక్రియ – దీనికై సమాఖ్య క్షేత్ర స్థాయి ప్రదర్శనలు, బీజక్షేత్రాలు నెలకొల్పాలన్న సంకల్పంతో ఉన్నది.
7. సమాఖ్య బలపడిన ప్రాంతాలలో తమ సంఘ పరిధిలోని గ్రామాలలో వికాస్, వాలంటరీ వాహినీ క్లబ్బులను నాబార్డు మరియు స్థానిక బ్యాంకు సహకారంతో స్థాపించి రైతులకు ఆర్థిక సహాయంతో పాటు, వివిధ అంశాలపై అవగాహన కల్పించే, సమావేశాలు, పర్యటనలకు వీలు కల్పించే కార్యక్రమాన్ని సమాఖ్య రూపొందించింది.
8. పశ్చిమ గోదావరి జిల్లాలో కౌలు ధర రైతులకు బ్యాంకు ఋణాలు ఇప్పించడంలో సమాఖ్య కృషి సల్పింది.
9. చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు, పంట యాజమాన్యంపై శాస్త్రవేత్తలతో అవగాహన, శిక్షణా కార్యక్రమాలను ఏర్పరచి మామిడి దిగుబడిని, నాణ్యతకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడమయింది.
10. రైతులు దళారీల చేతిలో మోసపోకుండా మామిడి రైతులకు సంఘాలుగా ఏర్పరచి, కోకాకోలా కంపెనీ ద్వారా వేరుగా సంప్రదింపులు జరిపి అధిక ధరలు కల్పించేందుకు వీలు కల్పించడం జరిగింది.

# కేంద్రం సవతి తల్లి ప్రేమ

కేంద్ర ప్రభుత్వం రైతులపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నదన దానికి ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని ప్రముఖంగా చెప్పుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఆరవ వేతన సంఘం సిపార్సు చేసిన మూడు నెలల్లోనే భారీగా జీత, భత్యాలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. వేతన సంఘం తన నివేదికలో అడిగినవి, అడగనవి అన్నీ కలిపి 2006వ సంవత్సరం నుండి  భారీగా వేతనాలు, బకాయిలు కేంద్ర ప్రభుత్వం అడిగిందే ఆలస్యమన్నట్టుగా భారీగా పెంచి వేసింది.

అయితే రైతుల విషయంలో వచ్చేటప్పటికి మొండి చెయ్యి చూపించింది. రైతు సంక్షేమం పై ప్రభుత్వం నియమించిన ప్రొఫెసర్ ఎ.ఎస్ స్వామి నాథన్ 2006 లో నివేదిక సమర్పిస్తే దానిపై ఇంత వరకు నిర్ణయం తీసుకోలేదు. గత రెండేళ్ళుగా స్వామి నాథన్ నివేదికను తొక్కిపట్టి రైతులను చిన్న చూపు చూస్తున్నది. ఉద్యోగుల పట్ల ఉదారంగ, ఆహారోత్పత్తులు చేసే అన్నదాతలను చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నది.

**వివిధ పంటలకు కేంద్ర ప్రభుత్వం 21-08-2008న ప్రకటించిన మద్దతు ధర క్రింది పట్టికలో చూడవచ్చు.**

| | పంటలు | రకాలు | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 | పెరిగినది | 2008-09 | పెరిగిన ధర శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ధాన్యం | కామన్ | 550 | 560 | 570 | 580 | 645-850 | 65(11.2) | 850 | 205(31.8) |
| | ధ్యాన్యం | గ్రేడ్ ఎ | 580 | 590 | 600 | 610 | 675-880 | 65(10.7) | 880 | 205 (30.4) |
| 2 | జొన్న | హైబ్రిడ్ | 505 | 515 | 525 | 540 | 600 | 60(11.1) | 840 | 240(40.0) |
| | జొన్న | మాల్థాండ్ | - | - | - | 555 | 620 | 65(11.7) | 860 | 240(38.7) |
| 3 | సజ్జ | | 505 | 515 | 525 | 540 | 600 | 60(11.1) | 840 | 240(40.0) |
| 4 | మొక్కజొన్న | | 505 | 525 | 540 | 540 | 620 | 80(14.8) | 840 | |
| 5 | రాగి | | 505 | 515 | 525 | 540 | 600 | 60(11.1) | 915 | 315(52.5) |
| 6 | కందులు | | 1360 | 1390 | 1400 | 1410 | 1550 | 140(9.9) | 2000 | 450(29.3) |
| 7 | పెసలు | | 1370 | 1410 | 1520 | 1520 | 1700 | 180(11.8) | 2520 | 820(48.2) |
| 8 | మినుములు | | 1370 | 1410 | 1520 | 1520 | 1700 | 180(11.8) | 2520 | 820(48.2) |
| 9 | పత్తి | | 1725 | 1760 | 1760 | 1770 | 1800 | 30(1.7) | 2500 | 700(38.9) |
| | | | 1925 | 1960 | 1980 | 1990 | 2030 | 40(2.0) | 3000 | 970(47.8) |
| 10 | వేరు శెనగ | | 1400 | 1500 | 1520 | 1520 | 1550 | 30(2.0) | 2100 | 550(35.5) |
| 11 | ప్రొద్దుతిరుగుడు | | 1250 | 1340 | 1500 | 1500 | 1510 | 20(0.7) | 2215 | 705(46.5) |
| 12 | సోయాబీన్ | నల్లవి | 840 | 900 | 900 | 900 | 910 | 10(1.1) | 1350 | 440(48.5) |
| 13 | నువ్వులు | | 1485 | 1500 | 1550 | 1560 | 1580 | 20 | | |
| 14 | ఆయిల్ సీడ్ | | 1155 | 1180 | 1200 | 1220 | 1240 | 20(1.6) | 2405 | 1165(940) |
| | **రబీపంటలు** | | | | | | | | | |
| | | | | | | | | | | |
| 15 | గోధుమలు | | 630 | 640 | 650 | 750 | 1000 | 250(33.3) | | |
| 16 | బార్లీ | | 525 | 540 | 550 | 565 | 650 | 85(15.0) | | |
| 17 | పప్పుధాన్యాలు | | 1400 | 1425 | 1435 | 1445 | 1600 | 155(10.7) | | |
| 18 | పప్పుధాన్యాలు | | 1500 | 1525 | 1535 | 1545 | 1700 | 155(10.0) | | |
| 19 | ఆవాలు | | 1600 | 1700 | 1715 | 1715 | 1800 | 85(5.0) | | |
| 20 | కుసుమ | | 1500 | 1550 | 1565 | 1565 | 1650 | 85(5.4) | | |
| 21 | పప్పుధాన్యాం | | 1565 | 1665 | 1680 | 1680 | 1735 | 55(5.0) | | |
| | **ఇతర పంటలు** | | | | | | | | | |
| 22 | కొపాల | మిల్లింగ్ | 3320 | 3500 | 3570 | 3590 | 3620 | 30(0.8) | 3660 | 40(1.1) |
| | ఈసం॥ | బాల్ | 3520 | 3750 | 3820 | 3840 | 3870 | 30(0.8) | 3910 | 40(1.0) |
| 23 | కొబ్బరి | - | - | - | - | - | - | - | 988 | - |
| 24 | జనుము | | 860 | 890 | 910 | 1000 | 1055 | 55(5.5) | 1250 | 195(18.5) |
| 25 | చెరకు | | 73 | 74.50 | 79.50 | 80.25 | 81.18 | 0.93(1.2) | 81.18 | 0(00) |
| 26 | పొగాకు | 2 గ్రేడ్ | | | | | | | | |
| | | నల్లరేగడి | 31.00 | 32.00 | 32.00 | 32.00 | 32.00 | 0(0.0) | | |
| | పొగాకు | తేలిక నేల | | | | | | | | |
| | | కిలోకు | 33.00 | 34.00 | 34.00 | 34.00 | 34.00 | 0(0.0) | | |

రైతులకు పంట ఉత్పత్తికి అయ్యే ఖర్చుకు, ప్రకటించిన మద్దతు ధరలకు ఎక్కడా పొంతన లేదు. ఉత్పత్తి ఖర్చులను మదింపు చేసే వ్యవస్థ కుప్పకూలిపోయింది. ఆ వ్యవస్థకు జన సత్యాలు కల్పించి రైతులకు మద్దతు దర బదులు గిట్టుబాటు ధర కల్పించాలి. ప్రొపెసర్ ఎం.ఎస్. స్వామి నాధన్ సూచించినట్టు ఉత్పత్తి ఖర్చులకు  అదనంగా 50 శాతానికి తక్కువ కాకుండా కలిపి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి.

**వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ**

రైతాంగాన్ని శాస్త్రీయమైన వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు నడిపించడానికి ఏర్పాటైన ఆధునాతన వ్యవస్థ "ఆత్మ'

(ATMA) అంటే వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ. రైతు దేశానికి వెన్నముక అయితే ఆత్మ రైతాంగానికి మెదడు వంటిది ఇది వ్యవసాయరంగంలో నిరంతర నిర్మిణాత్మకమైన అభివృద్ధిని సాధించడానికి రైతాంగానికి సహకరిస్తుంది. రైతు హిత కార్యక్రమాల నిర్వహణలో అనుసంధానం ఏర్పరచి సమగ్రతను పెంచడానికి పాటుపడటం ఆత్మ ప్రదాన లక్ష్యం. రైతాంగానికి విన్నూతన వ్యవసాయ విధానాలను పరిచయం పరిచయం చేసి రైతు సంఘాలు, సోసైటీలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు సాంకేతిక పరికరాలు, సహజ వనరుల వినియోగాల సామార్థ్యాలను సమర్థవంతంగా అందించే విశిష్ట కార్యక్రమాన్ని "ఆత్మ" చేపట్టడం ముఖ్య ఉద్దేశ్యం. కావున రైతు సోదరులు "ఆత్మ' యొక్క సేవలను వినియోగించుకొని లాభాపడాలని సమాఖ్య కోరుకుంటుంది.

## రాష్ట్ర ప్రభుత్వ అధీనములోని కార్యాలయములు




## కేంద్ర ప్రభుత్వ అధీనములోని కార్యాలయములు



## 2008 – సమాఖ్య కార్యక్రమాలు

1. ప్రస్తుత రైతుల దుస్థితికి కారణాలు, ఎవరు కారకులు? మనము ఏమి చేయాలి! ఎలా అభివృద్ధి సాధించాలి చర్చించి – కార్యక్రమాలు రూపొందించి – అమలు పరుచుట
2. పంటల వారీ సంఘాలు ఏర్పాటు చేసి ఆయా పంటలలో లోపాలను గుర్తించిత సంబంధిత అధికారులతో కలిసి సమస్యలను అధిగమించేటందుకు కృషి చేయాలి.
3. సీజనులో కోరవడిన ఉత్పాదకాల సరఫరాకై జిల్లా స్థాయి అధికారులను అడగాలి అవసరమైతే జిల్లా కలెక్టర్. జిల్లా పరిషత్ చైర్మన్ సంప్రదించాలి.
4. విధాన నిర్ణయాలలో వ్యవసాయమునకు సంబంధించిన అంశములలో జిల్లా స్థాయిలో రైతు పాత్ర ఉండేటట్టు చూడండి.
5. పంటల వారీ సంఘాలు తమ తమ పంటలపై విత్తనం వేసినప్పటి నుండి మార్కెట్టులో పంట అమ్మే వరకు వివిధ స్థాయిలో అవసరమైన అవగాహన  సదస్సులు జిల్లాస్థాయి సమాఖ్య సహకారంతో ఏర్పరచుకుని చర్చించి అమలు చేయాలి. సందేహాలు ఉంటే రాష్ట్రస్థాయి సమాఖ్యను సంప్రదించి సలహాలు పొందండి.
6. జిల్లాస్థాయి రైతుల సమావేశాలు నిర్వహించాలి – కార్యక్రమాల అమలు
7. వ్యవసాయంలో మహిళల పాత్ర ప్రధానం కాబట్టి వారిని ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి.
8. పాడి పరిశ్రమ మహిళలకు అప్పగించి ప్రోత్సహించాలి.
9. ప్రతి సంవత్సరం సమాఖ్య సంఘాల ఏర్పాటు పరిధిని పెంచాలి.
   పై కార్యక్రమములతో పాటు స్థానిక సమస్యలను బట్టి అవసరమైనప్పుడల్లా సమావేశములు నిర్వహించాలి.

**ముగింపు:** చివరిగా రైతు సోదరులు గమనించాల్సిన విషయం ఏమనగా మనం ఏర్పరచుకున్న సమాఖ్య ఈ కొద్ది కాలంలో ఎన్నో రైతుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి మరలచి ఎన్నో రాయితీలు సాధించగలిగాము. రైతే రాజు అన్న నానుడిని సార్ధకం చేయవచ్చన్న నమ్మకం మాకు ఉంది. రైతులకు మంచి చేయాలన్న తపన ప్రభుత్వానికి, పాలకులకులలో చాల మందికి ఉంది, కాని మన సమస్యల పట్ల వారికి సంపూర్ణమైన అవగాహన లేని కారణంగా వారు మనకు సహాయపడలేకున్నారు. అడగనిదే అమ్మ అయిన అన్నం పెట్టదు కాబట్టి మనము సంఘటితం అవుదాము మనకేం కావాలో మనం నిర్ణయించుకుందాము. మనకు అనుకూలమైన చట్టాలు చేయమని మనం ఎనుకొన్న ప్రజాప్రతినిధులకు చెబుదాము, అవసరం అయితే ఒత్తిడి తీసుకొద్దాం. రైతులు శక్తివంతులు, సంఘటితమైతే వారిక ఎదురులేదు కావున సంఘటితంగా కదలుదాం మనం కదిలి దేశాన్ని కదలిదాం.

### ఇ.సి మెంబర్స్

| సభ్యుల పేర్లు | పొజిషన్ | జిల్లా | కాంటక్ట్ నెంబర్ |
|---|---|---|---|
| శ్రీ.కె.ప్రభాకర్ రెడ్డి | ప్రెసిడెంట్ | రంగారెడ్డి | 040 66366439<br>98663 99706 |
| శ్రీమతి. సౌజన్య | వైస్–ప్రెసిడెంట్ | మహబూబ్‌నగర్ | 08504 226050<br>98662 77623 |
| శ్రీ.ఎమ్.వి.ఎస్ | సెక్రెటరీ | క్రిష్ణా | 08674 241177<br>98480 43377 |
| శ్రీ.అంజయ్య | ఇ.సి మెంబర్ | రంగారెడ్డి | 93945 24835 |
| శ్రీమతి. మహాలక్ష్మి | ఇ.సి మెంబర్ | రంగారెడ్డి | 99853 93488 |
| శ్రీమతి. ఎ. బుచ్చమ్మ | ఇ.సి మెంబర్ | మెదక్ | 958458 275299<br>99859 82664 |
| శ్రీ. శ్రీనివాసరెడ్డి | ఇ.సి మెంబర్ | వరంగల్ | 2455788<br>94402 82568 |
| శ్రీ.డి. రామక్రిష్ణా రెడ్డి | ఇ.సి మెంబర్ | మహబూబ్‌నగర్ | 0842 22208<br>98663 37281 |
| శ్రీ. వెంకటేశ్ యాదవ్ | ఇ.సి మెంబర్ | కడప | 08564 248665 |
| శ్రీ. గడ్డె శేషగిరి రావ్ | ఇ.సి మెంబర్ | వెస్ట్ గోదావరి | 08813 257450<br>94404 46282 |

# కో- ఆర్డినేటర్స్

| సభ్యుల పేర్లు | జిల్లా | కాంటాక్ట్ నెంబర్ |
|---|---|---|
| శ్రీ.కె. నగేష్ | వరంగల్ | 99492 73207 |
| శ్రీ.ఆది రెడ్డి | | 98494 49354 |
| శ్రీ.ఎన్.హరిలాల్ | నల్లగొండ | 98494 49354 |
| శ్రీ.ఎ.వి.రవీందర్ రెడ్డి | మెదక్ | 99631 20289 |
| శ్రీ.జి.రంగా గౌడ్ | | 94402 89857 |
| శ్రీ.డి.వి.ప్రతాప్ రెడ్డి | మహబూబ్‌నగర్ | 99666 43972 |
| శ్రీ.ఎస్.దర్శన్ | | 08548 258379<br>99086 73079 |
| శ్రీ.రాఘవ రెడ్డి | రంగారెడ్డి | 94408 62690 |
| శ్రీ.విజయచంద్ర రెడ్డి | చిత్తూర్ | 99494 66617 |
| శ్రీ.టి.బాలనరసింహారెడ్డి | కడప | 99894 94960 |
| శ్రీ.వేమారెడ్డి నిరంజన్ రెడ్డి | నెల్లూరు | 94901 42934 |

మళ్ళీ ఎన్నికలు వస్తున్నాయి. మోస పూరితమైన వాగ్దానాలకు సిద్ధపడతారా, మన రైతుల సమస్యలను పరిష్కరించే వ్యక్తులను, నాయకులను ఎన్నుకోవాలి.

**అధ్యక్షులు మరియు పాలకవర్గం**


రైతు సంఘాల సమాఖ్య

209, విజయాటవర్స్, శాంతి నగర్,

హైద్రాబాద్ - 500 028